HEALTH CHECKUP TODAY
HEALTHY LIFE TOMORROW

Thyrocare®
World's largest thyroid testing laboratory
ACCREDITED I NETWORKED I BARCODED

ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించండి.
ఆరోగ్యమయ జీవితాన్ని ఆనందించండి..

ఆరోగ్యం ప్రొఫైల్ క్యాంప్

తేది 11-02-2024 నుండి
తేది 14-02-2024 వరకు

సమయం:
ఉదయం 6-00 గంటల నుండి
గం॥ 10-30 ని॥ల వరకు

Aarogyam Profile-1
(58 Parameters)
@ ₹ ~~1999~~ **999/-**

- Lipid Profile [10]
- Liver Profile [12]
- Kidney Profile [8]
- Thyroid Profile [3]
- HbA1c
- CBC [24]

Aarogyam Profile-2
(65) Parameters)
@ ₹ ~~2999~~ **1999/-**

- Lipid Profile [10]
- Liver Profile [12]
- Kidney Profile [8]
- Thyroid Profile [3]
- HbA1c
- CBC [24]
- Vitamin B12
- 25-OH Vitamin D
- Cardiac Profile [5]

FREE! DOCTOR CONSULTATION

డా॥ T.V. రాజశేఖర్‌రెడ్డి, M.D.
బీపి, షుగర్, థైరాయిడ్, పక్షవాతం
మరియు
గుండె వ్యాధుల వైద్య నిపుణులు

డా॥ M. నాగిరెడ్డి, M.S.(Ortho)
ఎముకలు, కీళ్లు మరియు
నరాల వైద్య నిపుణులు

డా॥ R.J. స్వాతి, DGO,DNB
ప్రసూతి మరియు
స్త్రీల వైద్య నిపుణురాలు

క్యాంపు నిర్వహించు స్థలము:

శ్రీ మమత హాస్పిటల్

స్వతంత్రచౌక్, లక్ష్మినగర్, గోదావరిఖని.
☎ 08728-244744

పూర్తి వివరాలకు సంప్రదించండి.

M. THIRUPATHI
MLT, D-MPHA

FREE HOME SAMPLE COLLECTION SERVICE

☎ **9381667670**

ఉద్యోగుల గుండెల్లో రైళ్లు

హెచ్ఎండీఏలో ఏసీబీ తనిఖీలతో ఆందోళన

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజాకలం ప్రతినిధి):

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శివబాలకృష్ణ అరెస్ట్ తో రెవెన్యూ ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. పెద్దచేప వలకు చిక్కడంతో చిన్న చేపలు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. తమ పేర్లు ఎక్కడ భయటకు వస్తాయేమోనని భయపడి చస్తున్నారు. కొన్ని రోజులు హెచ్ఎండీఏ కార్యాలయంలో లంచం పేరు చేబితే అధికారులు ఉలిక్కిపడుతున్నారు. ఏమైనా పనులు ఉంటే ఈ వ్యవహారం మొత్తం సద్దుమణిగిన తర్వాత చూద్దామంటూ దాటేవేస్తున్నారు హెచ్ఎండీఏ కార్యాలయంలో ఏ పని జరిగినా...ఏ ఫైల్ ముందుకు కదలాలన్నా చేయి తడపాల్సిందే. ఈ విషయం ఆ కార్యాలయానికి ఒక్కసారైనా వెళ్లొచ్చిన ప్రతి ఒక్కరికీ అనుభవమే. ఇక్కడ సమాన పనికి సమాన వేతనం ఇస్తారో లేదో తెలియదు కానీ...అవినీతి సొమ్ములో మాత్రం వాటాల పంపకం సమానంగా ఉంటుంది. ప్యూన్ దగ్గర నుంచి...డైరెక్టర్ వరకు ఎవరికి చెల్లించాల్సింది వారికి ముట్టజెప్పాల్సిందే. లేకపోతే నీ ఫైల్ అక్కడే ఆగిపోతుంది. ఏసీబీ అధికారుల గాలానికి ఏకంగా హెచ్ఎండీఏ డైరెక్టర్ శివబాలకృష్ణ దొరకడంతో.... దిగువస్థాయి సిబ్బంది గజగజ వణికిపోతున్నారు. ఎందుకంటే హెచ్ఎండీఏ కార్యాలయంలో ఒక ఫైల్ మూవ్ అవ్వాలంటే డైరెక్టర్ ఒక్కరే సంతకం పెడితే సరిపోదు. ఖచ్చితంగా దిగువస్థాయి సిబ్బంది పాత్ర ఉండాల్సిందే. అధికారిక లెక్కల ప్రకారమే శివబాలకృష్ణ అక్రమ ఆస్తుల విలువ రూ. 250 కోట్లు దాటిపోవడంతో....ఇప్పుడు దిగువస్థాయి సిబ్బంది పాత్రపైనా ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. కార్యాలయంలో ఆయనకు సన్నిహితంగా వెలిగిన వారు, బినామీలు దాడుల భయంతో దినదిన గండంగా గడుపుతున్నారు. ఎప్పుడు ఏసీబీ అధికారుల నుంచి పిలుపు వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. తమ పై అధికారులు ఆదేశాలు పాటించినందుకు అవినీతి మరకలు తమకు ఎక్కడ అంటుకుంటాయోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏసీబీ నుంచి ఎప్పుడు పిలుపు వస్తుందోనని భయంగా గడుపుతున్నారు. శివబాలకృష్ణను కస్టడీలోకి తీసుకున్న ఏసీబీ అధికారులు...ఆయన ఇచ్చిన సమాచారం మేరకు అమీర్ పేటలోని స్వర్ణజయంతి కాంప్లెక్స్ లోఉన్న హెచ్ఎండీఏ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. కీలకమైన పత్రాలు జిరాక్స్ తీసుకోవడంతో పాటు కొన్నింటినీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకున్నారు. అన్ని దస్త్రాల పరిశీలన అనంతరం.... హెచ్ఎండీఏ ప్రణాళికా విభాగంలో ఆయన సూచనల మేరకు పలువురు ఉద్యోగులు పనిచేసినట్లు గుర్తించార. ఇప్పటి వరకు భారీ బహుళ అంతస్తుల భవనాల అనుమతులు, గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లకు ఇచ్చిన అనుమతుల పత్రాలను పరిశీలించిన అధికారులు....భారీగా అవకతవకలకు పాల్పడినా అనుమతులు ఇచ్చినట్లు గుర్తించారు. అలాంటి ఫైళ్ల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారినట్లు గుర్తించారు. క్షేత్ర స్థాయిలో ప్లానింగ్ ఆఫీసర్‌తో పాటు ఏపీవోలు, జేపీవోలు తనిఖీ చేసి నివేదికను రూపొందించాల్సి ఉన్నా, డైరెక్టర్‌గా ఉన్న బాలకృష్ణ చెప్పినట్లుగా నివేదికలు ఇచ్చినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో హెచ్ఎండీఏడైరెక్టర్ కింద పనిచేసిన కొందరు అధికారులను కూడా ఏసీబీ అధికారులు విచారించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. శివ బాలకృష్ణ విచారణ పూర్తయే వరకు హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగంలోని కొందరు అధికారులు కంటి మీద కునుకు లేకుండా గడపాల్సిన పరిస్థితి నెలకొంది.

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాప్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

సంప్రదించాల్సిన నంబరు: 9010972526

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

సుంకేట్ గ్రామానికి చెందిన నర్సు కి ఎల్వోసి ఇప్పించిన సునీల్ కుమార్

-హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో మోకాలి శాస్త్ర చికిత్స

-సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపిన నర్స్



మోర్తాడ్:(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 10 : జిల్లా నిజామాబాద్ బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామానికి చెందిన నర్సు హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో మోకాలి శాస్త్ర చికిత్స చేయించుకోవడం కోసం చేరడం జరిగింది. అయితే శస్త్ర చికిత్స కొరకు ఎక్కువ మొత్తంలో డబ్బు ఖర్చవుతుండడంతో వారి కుటుంబం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారిని సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఎల్వోసిని ఇప్పించారు. అడగగానే ప్రభుత్వం నుండి సహాయం చేయించిన ముత్యాల సునీల్ కుమార్ కి వారి కుటుంబానికి ధన్యవా దాలు తెలిపారు.

మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసిన కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజిగిరి,ఫిబ్రవరి10,(ప్రజా కలం ప్రతినిధి) మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్

ప్రెసిడెంట్ కేటీఆర్ ను గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎవరి కేటాయించిన వారిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆ దిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ సూచించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్,మల్లేష్,గౌతం, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి అందజేత

మల్కాజిగిరి,ఫిబ్రవరి 10 (ప్రజాకలం ప్రతినిధి) మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరేడ్మెట్ డివిజన్ ఓల్డ్ నేరేడ్మెట్ కు చెందిన శ్రీలత అనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి రూపాయలు 1,50,000 విలువగల మంజూరైన పత్రాన్ని లబ్ధిదారుల శ్రీలత కుటుంబానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శనివారం వారి చేతుల మీదుగా అందజేశారు.

హుజుర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి సి రాజు...

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా గజ్జె చరమందరాజు బదిలీపై వచ్చారు. ఈయన గతంలో నియోజకవర్గ పరిధిలో గల మఠంపల్లి యస్ ఐ గా విధులు నిర్వహించడం జరిగింది. ఈయన హయాంలో స్థానికంగా నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం జరిగింది. ఎంతో మంచి పేరున్న అప్పటి యస్ ఐ చరమందరాజు బదిలీ నిలిపి వేయాలంటూ స్థానిక విలేఖరులతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజలు, కులసంఘాల నాయకులు ఆందోళనలు చేయటం జరిగింది. ప్రస్తుతం ఈయన నల్గొండ టాస్కోర్స్ విభాగంలో సి ఐ గా పనిచేస్తూ బదిలీపై హుజుర్ నగర్ రావడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మీసేవ కేంద్రాలలో తనిఖీలు

-ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశాలు.

-మండలంలో మరలా ఆధార్ కేంద్రం.

వాజేడు ఫిబ్రవరి 10 (ప్రజాకలం ప్రతినిధి) మండల పరిధిలోని వాజేడు పేరూరు గ్రామాలలోని మీసేవ కేంద్రాలను శనివారం జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్(ఈడీఎం) సామజి దేవేందర్ డిఎం విజయ్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరల పట్టికలను పరిశీలించడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉండి మీసేవ సర్వీసులు అందించాలని నిర్వాహకులకు సూచించారు. వాజేడు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ఆధార సేవలు నిలిచిపోయిన నేపథ్యంలో మరలా ఆధార్ సేవలను నిర్వహించేందుకు రీ వెరిఫికేషన్ చేశారు. త్వరలో ఆధార్ సేవలు సైతం అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ రాహుల్ చంద్రవర్మ,గిర్ధవర్ కీసరి రాజు,రెవిన్యూ సిబ్బంది నాగరాజు, మీసేవ ఆధార్ నిర్వాహకులు గంట సర్వేశ్వరరావు, పోడెం సంతోష్, కుర్సం ప్రసాద్, అయ్యోరు కవిత పాల్గొన్నారు.

వాహనదారులు నిర్లక్ష్యమైన డ్రైవింగ్ తో ప్రమాదాలు

ప్రజాకలం ఫిబ్రవరి 10 : మెదక్ జిల్లాలోని అన్ని మండలాల్లో వాహనదారులు మద్యం సేవించి,ఇయర్ ఫోన్ పెట్టుకొని అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు.మెదక్ పట్టణ రూలర్ తూప్రాన్ నర్సాపూర్ రామయంపేట్ అల్లాదుర్గం సర్కిళ్ల పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనదారులు నిర్లక్ష్యమైన వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి

అవుతున్నారు.కొందరు వాహనదారులు వాహనాల నెంబర్ ప్లేట్లను మార్చుకొని రోడ్లపై తిరుగుతున్నారు.వాహనం ప్రమాదం జరిగితే గుర్తుపట్టలేని స్థితికి వెళ్తంది కొందరు వాహనదారులు రాంగ్ రూట్లో ప్రయాణాలు చేస్తూ ప్రమాదాలకు గురి అవుతున్నారు ప్రైవేట్ పాఠశాలల బస్సులకు విద్యార్థినిలకు తీసుకువచ్చేటప్పుడు పిల్లలకు వారి ఇండ్లకు వెళ్లేటప్పుడు బస్సులో అటెండర్ ను పెట్టవలసి ఉంటే ఏ బస్సులో కూడా అటెండర్ ను పెట్టడం లేదు ప్రమాదాలు కాకుండా పోలీసులు ఆర్టిఏ అధికారులు తనిఖీలు చేసి నెంబర్ ప్లేట్లు లేని వాహనాల యాజమాన్యాలపై చట్టరీత చర్యలు తీసుకోవాలని గ్రామాల్లో బెల్ట్ షాపులు జోరుగా అమ్మకాలు జరుగుతున్న పోలీసులు ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టుగా కనపడుతుంది కావున జిల్లా అధికారులు స్పందించి వాహనదారులకు ప్రమాదాలు గురికాకుండా చూడవలసిందిగా పలువురు కోరుతున్నారు

మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం హర్షనీయం

-కే వీ రంగాకిరణ్ బిజెపి జిల్లా అధ్యక్షులు

ప్రజాకలం ప్రతినిధి కొత్తగూడెం పిబ్రవరి 10:తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు, దేశ ఆర్థిక సంస్కరణలకు పునాదివేసిన స్వర్గీయ భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ను ప్రకటించడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈరోజు కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రధానిగా పివి నరసింహారావు ఎంతో సేవ చేశారని , వారి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న అవార్డుకు ఎంపిక చేయడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు . తెలంగాణ ప్రాంతానికి చెందిన పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు రావడం యావత్ తెలుగు ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు.అదేవిధంగా మాజీ ప్రధాని చరణ్ సింగ్ కు , వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కు భారతరత్న ప్రకటించడం ఎంతో సంతోషదాయకమని అన్నారు .ఈ ముగ్గురు దేశంలోనే అత్యుత్తమమైన భారతరత్న అవార్డుకు అర్హులని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు,స్టేట్ కౌన్సిల్ మెంబెర్ పైడిపాటి రవీందర్, , బీ జే వై ఎమ్ జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ,పట్టణ ప్రధాన కార్యదర్శి అధిమొల రాములు, , మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు యండి సలీం,అఖిల్,ప్రదీప్ రెడ్డి,రాజేష్ రెడ్డి, సాయి వికాస్,నికిల్ యాదవ్,

కృష్ణ జలాల పరిరక్షణకు కాంగ్రెస్ పై పోరాటం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10

ఉమ్మడినల్గొండ జిల్లా రైతులకు నష్టం కలిగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా నది ప్రాజెక్ట్ లన్నింటిని కెఆర్ ఏంభీ కి అప్పగించి సాగర్ ఆయకట్టు రైతులను మోసం చేసిందని హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే బి.అర్.యస్ పార్టీ నియోజక ఇంచార్జ్ శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని బి.అర్.యస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ చంటి క్రాంతి కిరణ్ గారితో కలిసి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత పద్ధతివలన కృష్ణా ప్రాజెక్ట్ లు కేంద్రం పరిధిలోకి వెళ్ళాయని, వాటిని సాధించుకునే క్రమంలో అధినేత కెసిఆర్ తో కలిసి పార్టీ నాయకులు , సాగర్ ఆయకట్టు రైతాంగం పోరాడాలి అని అన్నారు. రానున్న కాలంలో పార్టీ ని బలోపేతం చేసే విధంగా ప్రక్షాళన ఉంటున్నదని, ఉద్యమ కారులకు, పార్టీ సీనియర్ నాయకులు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. కార్యకర్తలు అధైర్య పడకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బి.అర్.యస్ కార్యకర్తలపై దాడికి పాల్పడే విధంగా వారి నాయకులను ప్రోత్సహిస్తున్నదనీ ... కార్యకర్తలు మనో ధైర్యంతో ఉండాలని... ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు.రానున్న పార్లమెంట్ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బి. అర్.యస్ పార్టీ విజయం సాదిస్తున్నదని అన్నారు. ఈనెల 13 న కెసిఆర్ అధ్యక్షతన జరిగే “ చలో నల్లగొండ” బహిరంగ సభ ను విజయవంతం చేయవలసినదిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం “చలో నల్లగొండ” పోస్టర్ ను ఆవిష్కరించారు. నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ... నాడు నీళ్ళ కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో మళ్లీ నీళ్ళ కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని... రాష్ట్రం పచ్చగా సుభిక్షంగా ఉంటే కాంగ్రెస్ వాళ్లకు నచ్చడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారంటీ ల అమలు తీర్చే పరిస్థితిలో లేదని అన్నారు. నల్లగొండ సభను విజయవంతంచేయవలసినదిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు ,జెడ్పీటీసీ లు, సర్పంచ్, ఎంపీటీసీ లు , కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: సీఐ బీ. సైదా

గజ్వేల్ నియోజకవర్గం:
10 ఫిబ్రవరి 2024 :

సిద్దిపేట జిల్లా పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం శుక్రవారం రాత్రి గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధి గజ్వేల్ నియోజకవర్గం కొల్గూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది.గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, ఎస్ఐ పరశు రాములుపాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ (సీఐ) సైదా మాట్లాడుతూమూఢనమ్మకాలు నమ్మవద్దు, ఈ టెక్నాలజీ ప్రపంచంలో భానుమతి వాళ్లు చేశారు వీళ్ళు చేశారు అంటే నమ్మవద్దు ఏదైనా అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రిలో చూపించుకోవాలన్నారు. చిన్న చిన్న తగాదాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో చిన్న పిల్లలను ఎత్తుకుపోయే బీహార్ ఇతర రాష్ట్రాలకు చెందిన హొగ్యాంగులు వచ్చినాయని సోషల్ మీడియాలో పుకార్లు, షికార్లు చేస్తున్నారు, అలాంటి వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ప్రవేశించలేదు అన్నారు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానాస్పదం గా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సంఘవి ద్రోహ శక్తుల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా బ్యాంకు వివరాలు ఏటీఎం కార్డు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో కూడా చెప్పొద్దు అన్నారు. వాట్సాప్ కు మరియు ఫోన్ కు ఎలాంటి మెసేజ్ వచ్చిన హొఓపెన్ చేయవద్దు స్పందించవద్దు అన్నారు. పోలీస్ కళా బృందం కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల పై మరియు మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడటం వలన కుటుంబంలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటన గురించి, ఈ మధ్య జరుగుతున్న ఆత్మహత్యలు గురించి,మరియు వృద్ధులైన తల్లిదండ్రులను మంచి చూసుకోవాలి, డ్రైవింగ్ లైసెన్స్, షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి పాటల ద్వారా, సిడిల హొద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, రవీందర్, తిరుమల, పాటల రూపంలో మరియు నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచారు. సైబర్ నేరం జరిగిన వెంటనే NCRP. పోర్టల్ (www.cybercrime.gov.in) లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్ 1930, కాల్ చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడు తున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, గ్రామ కారోబర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆగని అక్రమ పశువుల రవాణా

-బైండోవర్ కేసులా అయితే ఏంటి?

మా ఇష్టం.. ఎక్కువ మాట్లాడితే మీకే నష్టం అనే బెదిరింపులు

ఏ ఒక్క శాఖ అధికారి పట్టించుకోకపోవడం శోచనీయం.

ప్రజాకలం ప్రతినిధి చర్ల ఫిబ్రవరి 10:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చర్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పశువుల సంత కొంత మంది పాట పాడుకోవడం జరిగింది. సహజంగా పశువుల సంత వారానికి ఒక్కసారి నిర్వహించడం పరిపాటి. కానీ చర్ల మండలంలో ప్రతిరోజు పశువుల సంత రాత్రి వేళలో మాత్రమే నిర్వహిస్తుంటారు. చత్తీస్ ఘడ్ సరిహద్దు ప్రాంతం కావడంతో అక్కడనుండి ప్రతినిత్యం వందలాది పశువులను కొనుగోలు చేసి చర్ల తీసుకువస్తుంటారు. ప్రతినిత్యం రాత్రి సుమారు పది గంటల నుండి రెండు గంటల వరకు పదుల సంఖ్యల లారీలలో వందలాది అక్రమ పశువులను కంటైనర్లలో కబేలాలకు తరలించి వ్యాపారం నిర్వహిస్తున్నారు. కబేలాలకు పశువులను తరలించాలంటే కొన్ని నియమ నిబంధనలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఏ ఒక్క నియమ నిబంధన పాటించకుండా వందలాది గోవులను అనునిత్యం కబేలాలకు పంపిస్తున్న అధికారులు ఏ ఒక్కరు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

పశువుల అక్రమ రవాణా వ్యాపారస్తులపై బైండోవర్ కేసులు పెట్టినా మాకేంటి భయం, కేసులతో మాకు సంబంధం లేదనే విధంగా వ్యవహరిస్తూ అక్రమ పశువుల రవాణాను మాత్రం ఆపడం లేదు. ఏది ఏమైనప్పటికీ చట్టాన్ని పరిరక్షించాల్సిన అధికారులు కఠినంగా వ్యవహరించకపోతే అక్రమార్కులు చెలరేగిపోతారనేది సుస్పష్టంగా కనిపిస్తుంది. తక్షణమే ఉన్నతాధికారులు ఈ విషయంపై విచారణ జరిపించి సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మౌలిక వసతులను కల్పించండి ఎమ్మెల్యేను కోరిన గోపాల్ నగర్ వాసులు

మల్కాజిగిరి,ఫిబ్రవరి10,(ప్రజా కలం ప్రతినిధి) గోపాల్ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని శనివారం గోపాల్ నగర్ సంక్షేమ సంఘ ప్రతినిధులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని బోయినపల్లిలోని క్యాంపు

కార్యాలయంలో కలిసి కోరినట్లు కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు తెలిపారు. ఎమ్మెల్యే దీనికి స్పందించి అధికారులతో మాట్లాడి కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గోపాల్ నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్, మల్లేష్ యాదవ్,కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, డిఎస్ ఎన్ రాజు,మూర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ క్లబ్ రీజియన్ మీట్ సమావేశం

గజ్వేల్:10 ఫిబ్రవరి 2024 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లో శనివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్

రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ, సెక్రటరీ సంజయ్ గుప్తా ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ 320 డీ రీజియన్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, లయన్ బాబురావు, లయన్ గంపా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవలు మరువలేనివి అని, లయన్ గుడాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం కావడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరు సేవా నిరతి కలిగి ఉండాలని, డబ్బు సంపాదన తో పాటు సేవా తత్వం కలిగి ఉండాలని అన్నారు. సేవకు ప్రతి రూపం లయన్స్ క్లబ్ అని కొనియాడారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

గజ్వేల్: 10 ఫిబ్రవరి 2024 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణం సంగాపూర్ రోడ్ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటి యజమానురాలు ఒక విటుడు, ఒక మహిళను హొపట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు.హొశనివారం మధ్యాహ్నం సమయమున గజ్వేల్ పట్టణం హొసంగాపూర్ రోడ్ లో హొఒక మహిళ హసీనా ఏ రజియా, భర్త ఇస్మాయిల్, తన ఇంట్లో వేరే ఆడవారిని తీసుకొని వచ్చి వ్యభిచారం చేయుచున్నదని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది వెళ్లి దాడి చేసి నిందితుడు ముట్ట గణేష్ తండ్రి నర్సింలు, గ్రామం తునికి, మండలం ములుగు అతనిని మరియు ఒక మహిళను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 500 రూపాయలు 16 కండోమ్స్, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వ్యభిచార గృహ నిర్వాహకురాలు, విటుడు, విటురాలను గజ్వేల్ పోలీసులకు అప్పగించగా వారు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో పట్టణాల్లో గ్రామాల్లో కానీ ఇతర ప్రదేశాలలో సంఘ వ్యతిరేక కార్యక్రమాలు, జూదం, పేకాట, వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారమున్న, ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ హొ8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

కాల్వల పునర్నిర్మాణం కోసం మంత్రి ఉత్తమ్ ని కలిసిన సునీల్ కుమార్

మోర్తాడ్:(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 10

మోర్తాడ్ మండల కేంద్రంలోని మునలమ్మ చెరువు నుండి పంటపొలాలను పారించే కాలువ మండల కేంద్రంలోని ఎస్సి కాలని మధ్య నుండి పోతుంది. ఇది పాత కాలువ కాలక్రమేణా అది డ్రైనేజీగా మారిపోయింది.అయితే వర్షాకాలంలో చెరువు నిండినపుడు కాలువకు ఉన్న తూము ద్వారా నీరు ఎక్కువ మొత్తంలో బయటకు రావడం వల్ల పూర్తిగా చెడిపోయిన కాలువ నుండి కాలనీలోని చాలా మంది ఇళ్ళకు నీరు వెళ్ళి ఎస్సి కాలనీ మరియు కాలువ గుండా ఉండే ఇండ్లలోకి నీళ్ళు వెళ్ళి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈమధ్యనే కాంగ్రెస్ పార్టి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారు నేరుగా వెళ్ళి ఆ సమస్యను పరిశీలించడం జరిగింది. పూర్తిగా చెడిపోయిన కాలువను పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని గ్రహించిన ఆయన శనివారం రోజు ఆ సమస్యను ఇరిగేషన్ అండ్ క్యాడ్, ఫుడ్ అండ్ సివిల్ సప్లై శాఖల మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కలసి వివరించి ఆ కాలువ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమస్య పరిష్కారానికి కావలసిన నిధులను మంజూరు చేయడం జరిగింది.



రోడ్డు భద్రత నియమాలను పాటిద్దాం

రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం ....

- రోడ్డు భద్రత మనందరి సమిష్టి బాధ్యత...... - ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు
- పోలీసు, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, రక్తదాన శిబిరం ఏర్పాటు
- స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులు, ఆటో డ్రైవర్లు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 10 ప్రజాకలం ప్రతినిధి : రోడ్డు భద్రత నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారిద్దామని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు అన్నారు. శనివారం రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు కళ్యాణ మండపంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సు, రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి వాహనదారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని తెలిపారు. బయటకు వెళ్ళిన తమ కోసం కుటుంబ సభ్యులు ఇంటి వద్ద వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని వాహన దారులు గుర్తించాలని సూచించారు. అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. ప్రతి వాహన దారుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని , అతి వేగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దన్నారు. రాంగ్ రూట్ లో వాహనాలు నడుపవద్దని ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ ,రోడ్ భద్రత నియమాలు పాటించాలి అన్నారు. 40 మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. వీరికి డిఎస్పి శ్రీనివాసులు ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతకు ముందు జిల్లా రవాణాశాఖ అధికారిణి వాణి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహనదారులు తమ వెంట ఉంచుకోవలసిన సంబంధిత పత్రాల గురించి అవగాహన కల్పించారు. పోలీసు కళాజాత బృందం సభ్యులు రోడ్డు ప్రమాదాల గురించి తమ పాటలతో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో జిల్లా ఆర్టిఓ డా. వాణి, ఆర్డిఓ ప్రభాకర్, ఎల్లారెడ్డి సిఐ రవీంధర్ నాయక్, తహసిల్దార్ మహేందర్ కుమార్, ఎస్సై బొజ్జ మహేష్, ఏఎస్ఐలు నర్సింగ్ రావు, విజయ, సిద్దిఖీ, ఎంవిఐలు, రెడ్ క్రాస్ టీం మెంబెర్స్, పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్, లారీ యూనియన్, కార్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

'జాతి వైరాన్ని' మరిచి

'స్నేహం చేస్తున్న కోతి, కుక్క'

కుక్క కోతి స్నేహం గా ఆడుకుంటున్న దృశ్యాలు.

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 10 ప్రజాకలం ప్రతినిధి

'స్నేహానికన్న మిన్న లోకాన లేదురా' అనే పాట వినే ఉంటారు. స్నేహం మాధుర్యం అంత గొప్పది మరి. ఈ లోకంలో కష్టమొచ్చిన, బాధ వచ్చినా, సంతోషమొచ్చినా.. దుఃఖమొచ్చినా మొదటగా పంచుకునేది ఒక్క స్నేహితుడితోనే. ఈ స్నేహం మనుషులకే పరిమితం కాదు. జంతువుల్లోనూ చిగురిస్తుంది. లింగ బేధం లేకుండా, జాతి బేధం లేకుండా సమస్త జీవకోటిలోనూ స్నేహ భావన కలుగుతుంది. అందుకు నిదర్శనమైన ఘటనే కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం వెలుగు చూసింది. జాతి వైరాన్ని మరచి రెండు జంతువులు చెలిమి చేసి చెట్టాపట్టాలు వేసుకుని కలిసి ఉండడం చూపరులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. ఒకదాని వీపుపై మరొకటి ఎక్కి ఆడుకుంటుంటే.. గ్రామస్తులు చూసి ఆశ్చర్యపోతున్నారు. సాధారణంగా కుక్క, కోతి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉంటుంది. కుక్క ని చూస్తే కోతి ఆమడ దూరం పరుగెడుతుంది. ఒక్కోసారి కుక్కకు చుక్కలు చూపిస్తుంది కోతి. ఏదైనా పొలాల్లో గాని, చెట్టు మీదకు గానీ కోతులు వస్తే వాటిని తరిమేందుకు కుక్కల్ని ఉసిగొల్పుతారు.

కానీ ఇక్కడ మాత్రం రివర్స్ సీన్ కనిపించింది. వైరి జీవులు కాస్తా ఒక్కటయ్యాయి. ఎంతలా అంటే.. ఒకదానిని విడిచి మరొకటి ఉండలేనంతగా కలిసిపోయాయి. ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు కళ్యాణ మండపంలో కుక్క, కోతి మధ్య స్నేహం కుదిరింది. ఆ రెండూ ఒకదానికొకటి అమితమైన ప్రేమను పంచుకుంటూ కనిపించాయి.

పల్లెల్లో
బెల్ట్ దందా..!

నిషా నీడలో జుక్కల్ నియోజక వర్గం!

- బెల్ట్ షాపులు నిర్మూలన ఏక్కడ.?
- విచ్చల విడిగా పరిమితికి మించి బెల్ట్ షాపులు
- పైగ సమయ పాలన పాటించని నిర్వాహకులు
- వేకువ జామున 4 నుండి మద్యం విక్రయాలు
- ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని మద్యం నిర్మూలనకు అడ్డుకట్ట వేయాలని ప్రజల విజ్ఞప్తి

(ప్రజా కలం జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి)

బెల్ట్ షాపులను క్లోజ్ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి విధితమే.కానీ ఆ హామి వాగ్దానాలకే పరిమితమైందని ఆచరణలోకి సాధ్యం కాలేదని ఇవన్నీ కూడా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నియంత్రణలో నడుస్తాయి.అయితే జుక్కల్ నియోజకవర్గం వ్యాప్తంగా బెల్ట్ షాపులు విచ్చల విడిగా అనధికారిక మద్యం కేంద్రాలుగా గ్రామాల్లో వెలిశాయి. వీటితో పల్లెల్లో మద్యం ఏరులై పారుతుంది. ఇప్పుడు మందు దొరకని పల్లెలు అంటూ లేవు. నిబంధనలకు విరుద్ధంగా వెలసిన బెల్టు షాపులు ప్రజల్ని మద్యానికి బానిసను చేస్తున్నాయి. చిన్న చిన్న గ్రామాలలో పరిమితికి మించి ఒక్కొక్క గ్రామంలో 10 నుంచి 15 వరకు బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. ఇందులో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. గ్రామాల్లో సమయ పాలన పాటించకుండా వేకువ జామున 4 గంటల నుండి 11.12 గంటల వరకు బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. దీంతోగ్రామాల్లో ఎంతో మంది తాగుడుకు బానిసై జీవితాలు చిన్నాబిన్నం చేసుకున్న సంఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయి. మత్తుకు బానిసై ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబాలు రోడ్డున పడ్డ ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి.ముఖ్యం గా యువతపై ఇవి తీవ్ర ప్రభావం చూపాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధిపాలవుతున్నాయి. కల్తీ మద్యం దందా కూడా జోరుగా సాగుతోంది. మారో వైపు యువత తాగుడుకు బానిసై అనేక నేరాలకు పాల్పడుతున్నారు. కొందరు బెల్ట్ షాపు నిర్వాహకులు అధికార పార్టీ అండదండలతో మమ్మల్ని ఎవ్వడ్రా ఆపేది అంటూ విర్రవీగుతూన్నారు. ప్రజల ప్రాణాలు పోతే మాకేంటి డబ్బే ముఖ్యం అంటున్నారు. మహిళలు ప్రజాసంఘాలు మద్యం బెల్ట్ షాపులను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన బెల్ట్ దుకాణాల నియంత్రకు చెక్ పెడుతుందని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైన జుక్కల్ నియజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని బెల్ట్ షాప్ లపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ పూర్తి స్థాయిలో పర్యవేక్షించి బెల్ట్ షాపులకు అడ్డ కట్ట వేయాలని ప్రజలు తమ వేదనను వెళ్లగాక్కుతున్నరు.

వృద్ధురాలి హత్య కేసును చేదించిన పోలీసులు

- బంగారు నగల కోసమే హత్య చేసినట్లు ఒప్పుకున్న నేరస్తుడు రాజు
- నేరస్తుడి అరెస్ట్, రిమాండ్
- కేసును చాకచక్యంగా చేదించిన పోలీసులను అభినందించిన డిఎస్పి శ్రీనివాసులు

Name of the Officer
From
To
NARASIMHA
15-10-2016
CHANDRASHEKAR GOUD
13-11-2017
03-03-20
SATHYANNA
03-03-2019
31-10-2019
SHASHANK REDDY
31-10-2019
25-05-2022
ASULU
25-05-2022
NIZAMSAGAR project
Divisonal Police O
Kamareddy Rural
Yellareddy.

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 10 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని లింగంపేట మండలం శెట్పల్లి సంగారెడ్డి గ్రామంలో గత సంవత్సరం అక్టోబర్ 11న జరిగిన ఓ వృద్ధురాలి హత్య కేసును ఎట్టకేలకు పోలీసులు చేదించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శనివారం రాత్రి ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు వెల్లడించారు. లింగంపేట మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన మద్దెల కమలమ్మ (72) అనే వృద్ధురాలి ఒంటిపై ఉన్న బంగారు నగలను చూసి ఎలాగైనా వాటిని దొంగతనం చేయాలని దురుద్దేశంతో పక్కింట్లో నివాసం ఉండే పరకాల రాజు అలియాస్ జీవన్ అనే వ్యక్తి ఆమె ఇంట్లోకి దూరి చేతితో గొంతు పిసికి చంపి ఆమె ఒంటి పై ఉన్న నగలను తీసుకొని పరారయ్యాడు. మృతురాలి బంధువు మధ్యల వినోద్ కుమార్ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని ఆయన తెలిపారు. అనంతరం అనుమానితుడిగా ఉన్న పరకాల రాజు అలియాస్ జీవన్ ను విచారించగా తాను హత్య చేసినట్లుగా ఒప్పుకొని బంగారు నగలను దొంగలించారని తెలిపాడన్నారు.

ఈ మేరకు నేరస్తుడి నుండి 15.250 గ్రాముల బంగారు సిలువ గల తాడు, రెండు గ్రాముల బరువు గల ఒక జత చెవి కమ్మలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నేరస్తుడు రాజు గ్రామంలోనే ట్రాక్టర్ నడుపుకుంటూ వ్యవసాయం చేస్తున్నాడు. పంట సాగు చేయగా వచ్చిన డబ్బులు అప్పులకు సరిపోగా, వ్యక్తిగత ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తడంతో మృతురాలు కమలమ్మను హత్య చేసి బంగారు నగలను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడని ఆయన తెలిపారు. పరారీలో ఉన్న నేరస్థుడు రాజును శనివారం ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలోని పోలీసుల బృందం ఉదయం 10 గంటల ప్రాంతంలో శెట్పల్లి ఎక్స్ రోడ్ వద్ద పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. అనంతరం నేరస్తుడిని విచారించి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు ఎల్లారెడ్డి కోర్టులో హాజరు పరిచామన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎల్లారెడ్డి సిఐ రవీంద్రనాయక్, లింగంపేట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు రాజు, లిఖ్యా నాయక్ లను డిఎస్పి శ్రీనివాసులు అభినందించారు.

రోడ్లపైన వాహనాలను పార్కింగ్ చేయరాదు

-వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

వలిగొండ ఫిబ్రవరి 10 ప్రజాకలం: మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతున్నది. మండల కేంద్రానికి నిత్యం వేలాదిమంది ప్రజలు,వాహనదారులు,పలు పనుల నిమిత్తం వస్తుంటారు. దీంతో ట్రాఫిక్ సమస్య ప్రయాణికులకు తలనొప్పిగా మారింది. షాపులకు వెళ్లే ప్రజలు వాహనాలను రోడ్డుపైనే నిలపడంతో ట్రాఫిక్ తో ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ రిక్వెస్ట్ బస్టాప్ దగ్గర వాహనాలు నిలుపడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో శనివారం రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపారులకు ఎస్ఐ మహేందర్ లాల్ పలు సూచనలు చేశారు. అనంతరం వలిగొండ పట్టణంలోని భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై వాహనదారులకు,ఆటో డ్రైవర్లకు,ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వలిగొండ ఫిబ్రవరి 10 ప్రజా కలం:మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సంగెం,నాగారం, లోతుకుంట,నర్సాయిగూడెం, ఆర్రుర్,మత్స్యగిరిగుట్ట,వేములకొండ,ఎం తుర్కపల్లి,రెడ్ల రేపాక,టేకుల సోమారం గ్రామాలలో 2 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.,గోకారంలో ఎమ్మెల్సీ సిడిపి నిధులు 13 లక్షల 50.వేలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ప్రారంబోత్సవంలో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శనివారం ప్రత్యేక పరిశుద్ధ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్ బాల్స్, సోడియం హైడ్రోక్లోరైడ్ ద్రావణంను పిచికారి చేశారు. ప్లాస్టిక్ నివారణ చర్యలు చేపట్టారు. ఎంపీడీవో మానే ఉమాదేవి దత్తాయపల్లి ,వేల్పుపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పనులను, సానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి అని అన్నారు.ఎంపీ ఓ వెంకటేశ్వర్లు మండలంలోని మాదాపూర్ గ్రామంలో వారోత్సవాల్లో పాల్గొని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

సిపిఆర్ చేసి మహిళ ప్రాణాలను కాపాడిన ఎస్ఐ మహేందర్

వలిగొండ ఫిబ్రవరి 10 ప్రజాకలం: పోలీసులంటే శాంతిభద్రతలను పరిరక్షించడానికి కఠినంగా వ్యవహరించడమే కాదు..అవసరమైన సమయాల్లో,ఇతరులు ఆపదలో ఉన్నప్పుడు అందుకు తగ్గట్టుగా స్పందించడం కూడా అవసరమే..శనివారం వలిగొండ మండల కేంద్రంలోని భువనగిరి మండలం మన్నేవారిపంపు గ్రామానికి చెందిన మహిళకు హార్ట్ స్టోక్ రావడంతో అక్కడే కుప్పకూలిపోయింది. అక్కడే వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ మహేందర్ ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆ మహిళకు సిపిఆర్ చేసి ప్రాణాలను కాపాడి పోలీస్ వాహనంలోనే ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఆమెకు వైద్యులు మెరుగైన చికిత్స అందిస్తున్నారు.సిపిఆర్ ద్వారా మహిళ ప్రాణాలను కాపాడిన ఎస్ఐ మహేందర్ ను స్థానికులు అభినందించారు.

బడ్జెట్ తో పేదలు, రైతులు, యువతలో భరోసా

ఆరు గ్యారెంటీలకు పెద్దపీట

- కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనం

- యాదాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ సతీశ్ గౌడ్

అడ్డగూడూర్ /ఫిబ్రవరి 10
(ప్రజాకలం ప్రతినిధి)

తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ .. పేదల అభ్యున్నతి, మహిళా సాధికారత, యువతకి చేయూత, రైతు భరోసాకి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని.. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ సతీశ్ గౌడ్ పేర్కొన్నారు. రూ. 2,75,891 కోట్లతో ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆరు గ్యారెంటీలకు రూ. 53,196 కోట్లు కేటాయించి పెద్ద పీట వేశారని అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో ఆర్థిక ప్రణాళికను రూపొందించిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం, విద్యా, వైద్య రంగానికి ప్రాధాన్యత ఉంటుందనడానికి బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండింటిని అమలు చేసిన ప్రభుత్వం త్వరలో 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించనుందని అన్నారు.

రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతుల్లో ఆనందం నెలకొందని పేర్కొన్నారు. సకాలంలో ఫీజు రీయంబర్స్ మెంట్ నిధుల విడుదల, రైతులు, కౌలు రైతులకి భరోసాతో పాటు త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహిస్తామని బడ్జెట్ లో ప్రభుత్వం ప్రకటించడం.. ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ వాగ్దానం చేస్తే అమలు చేసి తీరుతుందని, ప్రస్తుత బడ్జెట్ హామీల అమలుకి బాటలు వేస్తుందని రాచకొండ సతీశ్ గౌడ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

క్రీడారంగం లో యువత ముందుండాలి

:టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

అడ్డగూడూర్ /ఫిబ్రవరి 10
(ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో 2014-15 పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గత ప్రభుత్వం పదేళ్లు సరిగ్గా క్రీడారంగంపై దృష్టి సారించి క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం అందకపోవడంతో ఎంతో ప్రతిభ ఉన్న క్రీడాకారుల సైతం వెలుగులోకి రాలేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడలకు పెద్దపీట వేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. ప్రస్తుత కాలంలో చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమని నేడు క్రికెట్,కబడ్డీ, వాలీబాల్ లాంటి ఆటలకు ఎంతో క్రేజ్ ఉందన్నారు. గ్రామీణ స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీల్లో రాణిస్తున్న క్రీడాకారులను ప్రోత్సహిస్తేనే వారు ఉన్నత స్థాయిలో రాణిస్తారు అన్నారు. పీఈటీలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు తెలంగాణ సాధించుకున్నదే నీళ్లు నిధులు నియామకాల కోసమని, పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో ఆ దిశగా పని చేసింది లేదని, ఏ రంగం కూడా అభివృద్ధి చెందింది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధైద పురుషోత్తం రెడ్డి,మాజీ సర్పంచ్ లింగాల సుధాకర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు యుగంధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చెడ మహేందర్ , ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు చేడే అంబేద్కర్, మాజీ సర్పంచ్ ఆలకుంట్ల నర్సయ్య, ఎంపిటిసి గురుమూర్తి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరశురాములు, లింగాల నర్సిరెడ్డి, లింగాల రాంరెడ్డి, మల్లారెడ్డి, రాపోలు యాదగిరి, 2014 -2015 ఎస్ఎస్సి బ్యాచ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ ప్రధాన పార్టీల్లో ఆశావహులు

నల్గొండ, ఫిబ్రవరి 10 : అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్లకు యమ డిమాండ్ కనిపిస్తోంది. గత ఏడాది డిసెంబరులో జరిగిన తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 11 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. దీంతో సహజంగానే కాంగ్రెస్ నుంచి ఎంపీ టికెట్లకు డిమాండ్ పెరిగింది. ఒక్కో లోక్ సభా నియోజకవర్గం పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా.. నల్లగొండ ఎంపీ సీటు పరిధిలో.. నల్గొండ, దేవరకొండ, నాగార్జున సాగర్, మిర్యాలగూడెం, హుజూర్ నగర్, కోదాడ స్థానాలు కాంగ్రెస్ చేతిలో ఉండగా, ఒక్క సూర్యాపేట మాత్రమే బీఆర్ఎస్ వద్ద ఉంది. భువనగిరి ఎంపీ సీటు పరిధిలోని జనగామ అసెంబ్లీ స్థానం బీఆర్ఎస్ చేతిలో ఉండగా, మిగిలిన ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, ఇబ్రహీంపట్నం ఆరు సెగ్మెంట్లు కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకునే కాంగ్రెస్ ఎంపీ టికెట్ల కోసం పోటీ పడుతున్నారు. నల్గొండ ఎంపీ సీటుకు ఇప్పటికే పలువురు దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి, సూర్యాపేట నాయకుడు పటేల్ రమేష్ రెడ్డి, కోమటిరెడ్డి ప్రధాన అనుచరుడు నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఇంకా మరికొందరు దరఖాస్తు చేసుకున్నారు. భువనగిరి టికెట్ కు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరుని తనయుడు డాక్టర్ సూర్యపవన్ రెడ్డి ఆశపెట్టుకున్నారు. మరో వైపు నల్గొండ స్థానానికి కోమటిరెడ్డి కూతురు శ్రీనిధిరెడ్డి కూడా టికెట్ రేసులో ఉన్నారన్న ప్రచారం కాంగ్రెస్ లో జరుగుతోంది. మొత్తంగా నల్గొండ, భువనగిరి ఎంపీ టికెట్ల కోసం కాంగ్రెస్ లో వారసుల పోటీ ఎక్కువగా కనిపిస్తోంది. నల్గొండ ఎంపీ సీటుకు బీఆర్ఎస్ లో కూడా పోటీ కనిపిస్తోంది.. తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి నల్గొండ ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు. ఈ మేరకు ఆయనకు అధిష్టానం నుంచి హామీ కూడా లభించిందని చెబుతున్నా స్పష్టత కొరవడింది. ఈ సీటు నుంచి తాము కూడా పోటీ చేస్తామని కొందరు మాజీ ఎమ్మెల్యేలు చెబుతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. భువనగిరి నుంచి అక్కడి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేరు వినిపించినా.. ఆయన సుముఖంగా లేరన్న ప్రచారం జరుగుతోంది. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డికి దగ్గరి అనుచరుడిగా ఉన్న మరో నాయకుడి టికెట్ ఇప్పించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. కాంగ్రెస్ తో పోలిస్తే.. బీఆర్ఎస్ లో టికెట్ల కోసం పెద్దగా పోటీ లేనట్లే కనిపిస్తోంది. మరో వైపు కేంద్రంలో ఈ సారి కూడా తమ పార్టీ అధికారంలోకి వస్తుందన్న ధీమాతో ఉన్న బీజేపీ నాయకులు ఎంపీ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. నల్గొండ నుంచి గత 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన జితేంద్ర కుమార్, ప్రముఖ న్యాయవాది నూకల నర్సింహారెడ్డి, నల్గొండ మున్సిపాలిటీలో బీజేపీ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ తదితరులు టికెట్ ఆశిస్తున్నారు. భువనగిరిలో మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తనకు టికెట్ వస్తుందన్న ధీమాతో ఉన్నారు. ఆయన 2014లో బీఆర్ఎస్ నుంచి ఇక్కడ ఎంపీగా గెలిచారు. 2019 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ఆయన బీఆర్ఎస్ ను వీడి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇపుడు తనకు టికెట్ వస్తుందన్న విశ్వాసంతో ఉన్నారు. ఇంకా... బీజేపీ నుంచి గంగిడి మనోహర్ రెడ్డి, శ్యాంసుందర్ రావు తదితరులు టికెట్లు ఆశిస్తున్నారు.

ఎస్సై ని సన్మానించినా నాయకులు

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ తక్యుద్దీన్ ను శనివారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దనావత్ శంకర్ నాయక్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, లు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ అధ్యక్షులు సొన్నయిల రఘు, ఎస్టీసెల్ అధ్యక్షులు పట్టు నాయక్, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, బొత్త రాములు,నాయకులు ఎలగల వెంకటేశ్ ,పులపల్లి వెంకటేష్, దుర్వసులు, చాప కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.....

నూతన ఎస్ఐ కి సన్మానం

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ తక్యుద్దీన్ ను తుర్కపల్లి మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, రుస్తాపూర్ ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్ ,కాంగ్రెస్ జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, దత్తాయపల్లి పాల సంఘం చైర్మన్ జిట్ట బాలకృష్ణ యాదవ్, వల్లపు రమేష్ పాల్గొన్నారు

కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

వలిగొండ ఫిబ్రవరి 10 ప్రజాకలం: మండలంలోని లోతుకుంటలో గల ఆదర్శ పాఠశాల,కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో విద్యార్థులకు

శనివారం కుష్టు వ్యాధిపై విద్యాధికారి జ్యోతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జ్యోతి మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు,మచ్చలు ఏర్పడ్డట్లు గమనించిన వెంటనే వైద్యుల సలహాలు తీసుకొని మందులు వాడవలిసిన పద్ధతిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము,దుర్గా,వైద్య సిబ్బంది శోభారాణి,సత్తయ్య,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి నూతన ఎస్ఐగా భాస్కర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి: ఫిబ్రవరి,10 (ప్రజా కలం)

భూదాన్ పోచంపల్లి ఎస్ఐగా భాస్కర్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి మండలంలో 24 గంటలు అందుబాటులో ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన వంతు కృషి చేస్తానని అన్నారు .ప్రజల సహాయ సహకారంతో ముందుండి పనిచేస్తామన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

RACHAKONDA
POLICE
WITH YOU

మోడల్ స్కూల్ విద్యార్థుల వ్యవసాయ క్షేత్రాల పర్యటన

మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్

మహేశ్వరం, ఫిబ్రవరి 10, (ప్రజా కలం)

మహేశ్వరం మోడల్ స్కూల్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా మహేశ్వరం మండలంలోని ఘట్టుపల్లి గ్రామానికి వెళ్లి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, రైతులతో మాట్లాడి వరి పంట పండించే విధానం,వరి నాట్లు వేయడం,కూరగాయలు పండించడం, పూల తోటల పెంపకం బ్రాయిలర్ కోళ్ల పరిశ్రమ, డైరీ ఫార్మ్ సందర్శించి రైతులతో మాట్లాడి ప్రత్యక్ష అనుభవాల ద్వారా విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకొని తెలియని విషయాలను తెలుసుకున్నారు. 9వ తరగతి బయాలజీలో ఉన్న "వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్లు- నూతన సాగు పద్ధతులు" అనే అంశంపై అధ్యయనం చేసి తెలియని విషయాలను తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ ధనుంజయ్ మాట్లాడుతూ విద్యార్థులు క్షేత్ర పర్యటనల ద్వారా నిజ జీవితంలో రైతులు పాటిస్తున్న వ్యవసాయరంగ సాగు పద్ధతులను అధ్యయనం చేయడం ద్వారా సబ్జెక్టులపై అవగాహన పెంచుకొని సులభంగా అర్థం చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెహానా బేగం నర్సింహ,కృష్ణ, కృష్ణవేణి 70 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఇండ్ల స్లాబ్ కోసం సీకులు సిమెంటు పంపిణీ

చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి, రంగారెడ్డి ఫిబ్రవరి 10, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో కమటం యాదయ్య తండ్రి జంగయ్య, తోట తిరుపతయ్య తండ్రి ముత్యాలు కి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇండ్ల నిర్మాణం అసంపూర్తి ఇండ్ల నిర్మాణం భాగంగా నిరుపేద కుటుంబాలకు ఇండ్ల స్లాబ్ కోసం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా సీకులు సిమెంటు పంపిణీ చేయడం జరిగింది. కుటుంబ సభ్యులు ఉప్పల్ వెంకటేశన్న కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ హైమావతి రమేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కళ్యాణ్, రాజు వార్డు నెంబర్ ఎం డి అసత్, నాయకులు జరుపులా కిషన్,అశ్రప్ పాండురంగయ్య, విష్ణు, అశోక్, వార్డ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

చర్చ్ గాగిల్లాపూర్ 28వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీలోని చర్చ్ గాగిల్లాపూర్ 28వార్డులో శనివారం రూ.45 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ జోస్ఫిన్ సుధాకర్ రెడ్డితో కలిసి నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ…అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు, స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్, నాయకులు సుధాకర్ రెడ్డి, జయ్ రాజ్ రెడ్డి, రంజిత్ రెడ్డి, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శివయాదవ్, మున్సిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు కొర్ర రవి, స్లీవారెడ్డి, రాజారెడ్డి, బాలశౌరి, సతీష్, సారథి, జగన్, రహత్, మోర హరీష్, ప్రభాకర్, జయంతి, మేరి, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే

కఠిన చర్యలు

తెలంగాణ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 10, (ప్రజా కలం)

విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్టు-2013 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్టేట్ ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లాలోని ముల్కల్ల గ్రామంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో నాణ్యత లేని ఆహారం పెడుతున్నారని ఆందోళన జరిగిన నేపథ్యంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, ఆహార కమీషన్ సభ్యులు ఆనంద్, గోవర్ధన్, శారద, భారతి, జ్యోతి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి బి.శేషాద్రి, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, ఆర్.సి.ఓ. స్వరూపారాణితో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు, వంటశాల, భోజనశాల, మూత్రశాలలు, తరగతి గదులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్టేట్ ఫుడ్ కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పాఠశాలలో నెలకొన్న పరిస్థితుల పట్ల ప్రిన్సిపల్ మోహన్పై ఆగ్రహం వెలిబుచ్చారు. నాణ్యత లేని ఆహారం అందించడం వల్ల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు దెబ్బతింటాయని, మెను ప్రకారం ఖచ్చితంగా ఆహారం అందించాలని ఆదేశించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థినీ, విద్యార్థులు వివరించగా కమీషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించి సకాలంలో నాణ్యమైన ఆహారంతో పాటు విద్యాబోధన జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ముల్కల్లలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. పాఠశాలల్లో ఖచ్చితంగా పేరెంట్స్ కమిటీ సంబంధించి రిజిస్టర్లు నిర్వహించాలని, ఫిర్యాదుల బాక్స్ అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం అందించే మౌలిక సదుపాయాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. వారం రోజుల్లో అన్ని పాఠశాలలను సందర్శించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో విద్యార్థుల సమస్యలు, ఆర్.సి.ఓ., ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది, ఫుడ్ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై వారం రోజుల లోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని అధికారులను, బాధ్యులపై నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్టు-2013 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

అరు గ్యారంటీ పథకాలను ప్రతి ఒక్కరూ

స్వదినియోగం చేసుకోవాలి

-డిసిసి అధికార ప్రతినిధి స్థానిక ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి

కడ్తాల్, రంగారెడ్డి, ఫిబ్రవరి 10,(ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల పథకాలలో గతంలో దరఖాస్తు చేసుకున్న సందర్భంగా ఎలక్ట్రిసిటీ సర్వీస్ బిల్లుకు రేషన్ కార్డు లింక్ మరియు 500 రూపాయిల గ్యాస్ సర్వీస్ తప్పు ఒప్పులను సరిదిద్దుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో కడ్తాల్ పట్టణ గ్రామపంచాయతీలో ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు ఆశావర్కర్ల సమక్షంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొని పర్యవేక్షించి సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా 6 గ్యారంటీ పథకాలను ప్రతి ఒక్కరూ స్వదినియోగం చేసుకోవాలనీ సూచించారు. గతంలో ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న సందర్భంగా అందులో తప్పు ఒప్పులు ఉంటే ఆశ వర్కర్లు ఫోన్ కాల్ ద్వారా సమాచారం ఇస్తారని దాని ద్వారా తప్పులను సరిదిద్దుకోవాలని అదేవిదంగా ఎలక్ట్రిసిటీ బిల్ సర్వీసులో రేషన్ కార్డ్ లింక్ చేసుకోవాలని ప్రజలకు సూచించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీల అమలుకు కార్యాచరణ సిద్ధం చేస్తుందనీ అన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుందనీ అన్నారు. ఇటీవల కేబినెట్ భేటీలో మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని నిర్ణయించామని అన్నారు. ఈ రెండు పథకాల అమలుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో సంకీర్ణ ప్రభుత్వ ప్రజాపాలన నడుస్తుందని అన్నారు. ఈ ఆరు గ్యారెంటీల పథకాలు అర్హులైన ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, ఎలక్ట్రిసిటీ ఏఈ నరేందర్, సేవాదల్ అధ్యక్షులు లక్ష్మయ్య, మంకీ శ్రీను, అజ్జార్ అలీ, క్యామ రాజేష్, బోసు రవి, ఇమ్రాన్ బాబా, శ్రీశైలం, పాండు, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఆశ వర్కర్లు మంగ, లావణ్య, బాగ్యమ్మ, యాదమ్మ, జ్యోతి మరియు ప్రజలు పాల్గొన్నారు.

భారతరత్న గ్రహీత పీవీ కి ఘన నివాళులు అర్పించిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 10, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణా పురం డివిజన్ లో మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ పాములపర్తి వేంకట నరసింహారావు కి భారత దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న అవార్డును ప్రకటించిన నేపథ్యంలో అల్మాపురి ఎక్స్ రోడ్డు వద్ద గల పి వి కాంస్య విగ్రహాన్నికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి నివాళులర్పించారు ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల జాతిపిత పీవీ నరసింహారావు అని అన్నారు.

దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి తెలుగు వ్యక్తి పీవీ అని, సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కిచ్చిన గొప్ప నాయకుడని అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఆయన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ తగినరీతిలో గౌరవిస్తుందని అని అన్నారు. పీవీ సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధానికి భారతరత్న అవార్డు వచ్చింది అని అన్నారు.

దేశ రాజకీయాల్లో ఉన్న వ్యక్తులకు పీవీ స్ఫూర్తిదాయకమని అని అన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లేంకి ధనరాజ్ గౌడ్,వెంకటేశ్వర్లు, తలాటి రమేశ్ నేత, గట్ల రవీంద్ర, బొడ్డుపల్లీ మహిందర్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్ యాదవ్, రాజు నాయక్, భాస్కర్ నాయక్, పగడాల శ్రీశైలం, కల్యాణ్,పెద్దవూర,సైదులు, ప్రేమ్ నాయక్, శ్రీధర్, మణికంఠ,కృష్ణ, రవి నాయక్,భూపాల్ రెడ్డి, కోటయ్య, భారత్ వాజ్, టింకు,శివ,సలీం, శ్రీకాంత్ రెడ్డి, అశోక్,పూర్ణ చందర్, జావేద్, విప్లవ్ రెడ్డి,నగేష్ మహిళా నాయకురాలు లక్ష్మి, రేణుక, జ్యోతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

16 న జరిగే దేశ వ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలి

-జిల్లా అధ్యక్షులు దుబ్బాక రాంచందర్

రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగాళ్ల కుమార్

మహేశ్వరం, ఫిబ్రవరి 10,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో 16 న దేశ వ్యాప్తంగా జరగుతున్న గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కర పత్రం ప్రచారం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రాంచందర్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగాళ్ల కుమార్ మాట్లాడుతు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి పదవులను అనుభవిస్తూ రాజ్యాంగాన్నే మార్చి మనువాద సిద్దాంతాన్ని తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు తల్లి పాలు తాగి తల్లి రొమ్మును కోసివేసే చందంగా వుంది బీజేపీ విధానం బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 10 సంవత్సరాలు ఐన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి అమలు చేయడంలో విఫలం చెందారు. కాబట్టి బిజెపి మీదా ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను మర్చి పోవటం కోసం శ్రీ రాముని అక్షింతల పేరుతో ప్రజల దగ్గరికీ వచ్చి మోసం చేయడం అలవాటుగా మారిపోయింది. ఇప్పటికే దేశం ప్రమాదంలో పడింది దానితో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పు తున్నాడు బిజేపీ మోదీ కార్మికుల పేదావారి హక్కులు పూర్తిగా ధ్వసం చేసింది. పేదా మధ్యతరగతి ప్రజానీకం మీద మోయలేని భారాలు మోపింది కాబట్టి బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ 16 న దేశ వ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ప్రజా నికాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రాయి కంటి శేఖర్, గాదే సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో గ్రామ పంచాయితీ సెక్రటరీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

డీసీసీ వైస్ ప్రెసిడెంట్ జూపల్లి వెంకటయ్య యాదవ్



చారకొండ, కల్వకుర్తి, ఫిబ్రవరి 10, (ప్రజా కలం)

జూపల్లి గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి గా నియమితులైన చారకొండ ఎమ్మార్వో ని గ్రామ పంచాయితీ సెక్రటరీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ జూపల్లి వెంకటయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మూజ్జు భాయ్ (ముస్తాఫా), సిరజ్,బాలస్వామి,శ్రీను,జంగయ్య , మల్లికార్జున్,రాజు, అంజయ్య, రాములు,ఇదమయ్య, అక్రమ్,అస్లం, శివ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com